జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 22-06-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 52 పేజీలు: 4 వెల : రూ.7


# రిమ్స్‌లో.. దొంగలు

* ప్రభుత్వ సర్వచోరాసుపత్రిగా మారిందని విమర్శలు * వార్డుల్లో అర్ధరాత్రి చోరీలు
* రోగులు, బంధువుల బంగారు ఆభరణాలు, నగదు మిస్సింగ్ * ఆసుపత్రిలో పనిచేయని పలు సీసీ కెమెరాలు * ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఆయా విభాగాధిపతులు * ఇబ్బందులు పడుతున్న రోగులు




**శ్రీకాకుళం క్రైం, జూన్ 21 (వార్త):** జిల్లా కేంద్రంలోని సర్వజనాసుపత్రి.. సర్వచోరాసుపత్రిగా మారుతోంది. రాత్రి అయితే చాలు రిమ్స్ వార్డుల్లోని రోగులకు సంబంధించిన బంగారు ఆభరణాలు, నగదు, సామగ్రి మాయమవుతోంది. రోగులు, వారి బంధువులు తమ పడకల వద్ద నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఉదయం లేచేసరికి తమకు చెందిన నగదు, బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో రోగులు లబోదిబోమంటున్నారు. సంబంధిత వార్డుల్లోని అధికారులు, వైద్యులు, సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకున్న దాఖలాలు లేవు. జిల్లాకు సంబంధించి అతిపెద్ద ఆసుపత్రి రిమ్స్‌లో చోరీలు నిత్యకృత్యంగా మారింది. నిరుపేదలు జిల్లా నలుమూలల నుంచి ఈ ఆసుపత్రికి వైద్యానికి వస్తారు. కొందరు శస్త్రచికిత్సలు చేయించుకుంటారు. రోగులకు సహాయంగా వారి బంధువులు ఆసుపత్రి వద్ద ఉంటారు. ఐసీయూ, మిగతా వార్డుల్లోకి సహాయకారులు ఉండేందుకు అవకాశం ఉండదు. దీంతో రోగులకు చెందిన బంగారు ఆభరణాలు ఒంటిమీదే ఉంటాయి. సర్జరీ సమయంలో వాటిని శరీరం మీద ఉంచకూడదు. దీంతో బ్యాగుల్లో ఉంచుకుంటారు. సర్జరీ అయిన తర్వాత వారికి మత్తు ఇంజక్షన్‌ను వైద్యులు ఇచ్చి ఉండడంతో స్పర్శ తెలియదు. ఆపరేషన్ అయిన తర్వాత వారిని వార్డుల్లోకి షిఫ్ట్ చేస్తారు. రాత్రి సమయంలో రోగులు నిద్రించే సమయంలో అగంతకులు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆసుపత్రిలో ప్రతివార్డు, తదితర ప్రాంతాల్లో లక్షలు ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిలో సగానికిపైగా పనిచేయడం లేదు. దీంతో రాత్రిపూట చోరీలకు పాల్పడుతున్న వారి బండారం బయటపడడం లేదు. గతంలో సీసీ కెమెరాల పర్యవేక్షణకు సిబ్బంది ఉండేవారు. ప్రస్తుతం ఎవరూ లేకపోవడంతో సీసీ కెమెరాలు ఉన్నా లేనట్టే. తమకు చెందిన నగదు, బంగారు ఆభరణాలు పోయినా ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక రోగులు, వారి ఇబ్బందులు మౌనం వహిస్తున్నారు. రిమ్స్‌లో ఔట్‌పోస్టు ఉన్నప్పటికీ వారు కేవలం ఆసుపత్రికి వచ్చే యాక్సిడెంటల్ కేసుల నమోదుకే పరిమితమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా లేనట్టే అన్న వాదన ఉంది. ఇకనైనా ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి రిమ్స్‌లో చోరీలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

---

# ఆసనోత్సవం

* పండగ వాతావరణంలో యోగా దినోత్సవం
* చిన్నా పెద్దా తేడా లేకుండా ఆసనాలు వేసిన జిల్లావాసులు
* యోగా విశిష్టతను వెల్లడించిన వక్తలు





**శ్రీకాకుళం, జూన్ 21 (వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలు, యోగా సంస్థలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో యోగాసనాలు వేశారు. యెగా విశిష్టతను ప్రజలకు ,విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోజుకో గంట యోగా చేయడం వల్ల మానసికంగా, ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉంటామని వక్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎచ్చెర్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్.రాధిక, ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా యోగ ప్రక్రియ చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచి సిబ్బందిచే యోగ ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగ యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకతను గురించి తెలిపి ప్రతిరోజు యోగకు కొంత సమయాన్ని కేటాయించినట్లయితే రోగనిరోధక శక్తి పెరిగి అనారోగ్యాలు దరి చేరవని, మానసిక ఒత్తిడి తగ్గించి,మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వివరించారు. యోగ అనేది ఒక గొప్ప ఉపశమనమని చెప్పారు. ఈ యోగ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి. ప్రేమ్ కాజల్, డీఎస్పీలు, సీఐలు ఆర్ఐలు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# .. అనే నేను



* అసెంబ్లీలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం * తొలిసారి నలుగురు ఎమ్మెల్యేలు
* అచ్చెన్నాయుడు ఆరోసారి, అశోక్ మూడోసారి, కూన రవి, బగ్గు రెండోసారి








**శ్రీకాకుళం, జూన్ 21 (వార్త):** శాసనసభా సమావేశాలు ప్రారంభం కావడంతో సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారితో ప్రోటెం స్పీకర్ బుచ్చయ్యచౌదరి అసెంబ్లీలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లాకు సంబంధించి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో ఏడుగురు టీడీపీ, ఒకరు బీజేపీకి చెందిన వారు ఉన్నారు. ఆరోసారి అచ్చెన్నాయుడు, మూడోసారి బెందాళం అశోక్, రెండు సార్లు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి ఉన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు నడుకుదిటి ఈశ్వరరావు, గొండు శంకర్, మామిడి గోవిందరావు, గౌతు శిరీషలు తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. వారంతా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సీఎం చంద్రబాబునాయుడును కలిశారు. చేస్తామని తెలిపారు. వీరంతా .. అను నేను అంటూ గద్గద స్వరంతో ప్రమాణం చేస్తున్న సమయంలో వీరి అభిమానులు ఒక్కసారిగా పొంగిపోయారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆయా ఎమ్మెల్యేల అనుచరులు విజయవాడకు తరలివెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం వారిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వారి నియోజకవర్గాల్లో అభిమానులు, అనుచరులు బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.











# వినియోగదారులకు అసౌకర్యం లేకుండా గ్యాస్ సరఫరా

**పలాస, జూన్ 21(వార్త):** రోడ్ డెలివరీకి నో అంటు.. రోడ్డు డెలివరీకి మొగ్గు అనే శీర్షికతో 'వార్త'లో వచ్చిన కథనానికి శ్రీ లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ ప్రతినిధి పెంట శ్రీనివాస్ స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో గ్యాస్ డెలివరీ ఇంటింటికి సరఫరా కావడం లేదన్న విషయంపై కిందిస్థాయి సిబ్బందితో చర్చించామన్నారు. ఇకమీదట గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వారి ఇంటికి సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏ వినియోగదారుడుకైనా గ్యాస్ సరఫరాలో ఇబ్బంది వస్తే తమ కార్యాలయానికి ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు. ఇప్పటివరకు ఏ గ్యాస్ లబ్ధిదారుడుకైనా అసౌకర్యం కలిగి ఉంటే, మరోసారి అలా జరగకుండా చూస్తామని వివరించారు.

# ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం

## జూనియర్ సివిల్ జడ్జి తేజ చక్రవర్తి

**టెక్కలి, జూన్21 (వార్త):** ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్. ఆర్.తేజ చక్రవర్తి మల్ల అన్నారు. టెక్కలిలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ ఒత్తిడిని దూరం చేసి మానసికానందాన్ని, శారీరకంగా దృఢంగా మార్చే దివ్య ఔషధమే యోగా అని తెలిపారు కార్యక్రమంలో టెక్కలి కోర్టు న్యాయవాది కె.వెంకటరావు, కోర్టు సూపరింటెండెంట్లు ఎం.రూపావతి, పి.వెంకట రాజు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## యోగాతో ఆరోగ్యం

**మందస, జూన్ 21 (వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాదరావు మహిళా సంఘాల సభ్యులకు, వీవో, ఓబీలకు యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా సభ్యులు చేత యోగాసనాలు వేయించారు. అనంతరం ఏపీఎం మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా చేయటం వలన మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఏకాగ్రతను పెంచుతుందన్నారు. కార్యక్ర మంలో ఏపీఎం గొడబ ప్రసాదరావు గారు, విఓఏలు నాగమణి, గాయత్రి, శోభ, నీరజ, శారద, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## జ్ఞానభారతిలో యోగా దినోత్సవం




**ఇచ్ఛాపురం, జూన్ 21 (వార్త):** జ్ఞాన భారతి సిబిఎస్ఇ సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి, సీఈఓ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగ విన్యాసాలను ప్రదర్శించారు. సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. పాఠశాల సెక్రెటరీ జోహార్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా యోగాసనాలను వేశారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అలీమ్ ఖాన్, పిఈటిలు కైలాష్ కుమార్ పండా, దూడ రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవంలో ఆసి సత్యం రెడ్డి, బర్రి రామ్మూర్తి రెడ్డి, కర్రి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## కోడూరులో యోగా దినోత్సవం

**ఆమదాలవలస, జూన్ 21 (వార్త):** కోడూరు ఉన్నత పాఠశాలలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు సీపాన కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులం అవుతామన్నారు. కార్యక్రమంలో కరుకోల రమేష్, కరుణాకర్‌రావు, చింతాడ ఉమామహేశ్వరరావు, హైస్కూల్ చైర్మెన్ కరుకోల ధర్మేంద్ర, సీతారాం, ఎంపీటీసీ పైల మల్లేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కరుకోల భాస్కర్ రావు, కిల్లి లక్ష్మణరావు, బగాది అర్జునరావు, చింతాడ మల్లేష్, కూన అన్నయ్య, పిల్లి దండాసి, లండ ఎర్రయ్య, ఇలపండ ధర్మారావు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ సేవా పథకం అధికారి, రెడ్క్రాస్ నోడల్ ఆఫీసర్, రోటరి ఉపాధ్యక్షుడు జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో యోగ గురువు లగుడు అప్పన్న, లగుడు లక్ష్మి యోగభ్యాసాలు నిర్వహించారు. అనంతరం యోగ గురువులు లాగుడు అప్పన్న, లక్ష్మి లను రోటరీ అధ్యక్షులు కె.సంజీవరావు, శిల్ల.రవి, దుంపల శ్యామలరావు, రోటరీ ఉపాధ్యక్షులు, జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబు దుశ్శాలువతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, యోగ ఆర్గనైజేషన్స్ పాల్గొన్నారు.




## మానసిక ప్రశాంతత.. యోగాతోనే సాధ్యం

**వీరఘట్టం, జూన్ 21(వార్త):** మానసిక ప్రశాంతత యోగా తోనే సాధ్య మని ఎంపీడీవో ఎం.వి. బాలసుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని నడుకూరు, విక్రమపురం గ్రామాలలో ఉపాధి హామీ పథకం వేతన దారులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. యోగాతో మనస్సు, శరీరం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు యోగా ప్రాముఖ్యతను తెలిపేం దుకు 2015 నుండి ప్రతి సంవత్సరం జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్స వాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనస్సు ప్రశాంతంగా ఆరోగ్యకరమైన శరీరం కలిగి ఉండాలంటే ప్రతీ ఒక్కరు రోజూ కనీసం గంటసేపైనా యోగా చేయాలని సూచించారు. నీరసం, ఒత్తిడి, వ్యాధుల నుంచి బయటపడటానికి రోజూ యోగాను చేయాలని ఆయన అన్నారు. జీవి తంలో ఆందోళన, శరీరక ఒత్తిడిని జయించాలంటే యోగా ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి సత్యము నాయుడు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## యోగా.. ప్రపంచానికి ఆదర్శం

### బీజేపీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్




**మెళియాపుట్టి, జూన్ 21 (వార్త):** యోగాతో ప్రపంచానికి మేలు జరుగుతుందని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త సలాన శరత్ కుమార్ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ పైడి పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు యోగా గొప్పతనంతో పాటు అనుసరిస్తే కలిగే లాభాలను గూర్చి వివరించారు. అలాగే మోదీ ప్రపంచంలోని నలుమూలలకు వ్యాపించేందుకు కృషి చేసే నాయకుడని మోదీని కొనియాడారు. అనంతరం మాడుగుల రమేష్ మాస్టర్ పలు యోగా ఆసనాలు వేశారు. ఈ సంధర్భంగా ఆయనతో పాటు మండల బీజేపీ నేతలు నక్క వెంకటరావు, వంజంగి రమేష్, జనసైనికులు దుక్క బాలరాజు, పత్రి మణికంఠ, మెళియాపుట్టి వైద్యులు గ్రీష్మ, టీడీపీ నేతలు రాజాన మోహన రావు మాస్టరు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఒలింపియాడ్‌లో బోరుభద్ర విద్యార్థులకు ర్యాంకులు

**సంతబొమ్మాళి, జూన్ 21 (వార్త):** జాతీయ స్థాయి ప్రతిభా పరీక్ష సెమ్స్ ఒలింపియాడ్‌లో బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన పట్నాన శ్రీమృదుల రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారని ఆయన ప్రశంసించారు. పొట్నూరు హరేంద్ర జోనల్ స్థాయి లో 5వ ర్యాంకు, జవ్వాది జాహ్నవి 9వ ర్యాంకు, సార ఇందు జోనల్ స్థాయి 16వ ర్యాంకు, మార్పు కీర్తిక 17వ ర్యాంకు సాధించిందన్నారు. 8వ తరగతి విభాగంలో రాష్ట్ర 10వ ర్యాంకు కొన్ని విజేంద్ర, 24వ ర్యాంకు బైరి మనీష్ కుమార్, 34వ ర్యాంకు గన్నవరపు సూర్య సాధించారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు బహుకరించనున్నట్లు సెమ్స్ ఒలింపియాడ్ సంస్థ నుంచి వర్తమానం వచ్చిందన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమా శంకర్, ఎ.వెంకట రెడ్డి, కె.త్రినాధరావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, జి.జగదాంబ, బి.రజిని, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, ఎ.శంకరరావు, బి.కమలకుమారి, గోపాలరెడ్డి, సుశీల దేవి, కృష్ణ, సాయి శివాని, త్రివేణి అభినందించారు.

## బొడ్డపాడులో విత్తనాలు పంపిణీ



**పలాస, జూన్ 21(వార్త):** బొడ్డపాడు ఆర్బీకే వద్ద రైతులకు సబ్సిడీతో విత్తనాలను వ్యవసాయశాఖ అధికారిణి పావని ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌డిఏ కూటమి నేతలు కిక్కర ఢిల్లీ రావు, బొడ్డు దుష్యంత్, తామాడ అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ కు వంశధార రెండవ ఛానల్ నుంచి సాగునీరు అందించేందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి చేస్తున్నారని, ఈ మేరకు రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడుతో కలిసి ప్రణాళిక తయారు చేశారన్నారు. అందులో భాగంగానే శుక్రవారం నుంచి కాలువ పూడికలు తొలగించే పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్దానం రైతు సంఘం నాయకులు దాసరి శ్రీరాములు, రాజా ము గుణవంతు, మద్దెల ధర్మారావు, మామిడి కమలమ్మ, మురిపింటి ఖగేష్ రైతులు పాల్గొన్నారు.

## 23న విద్యా సదస్సు

**మందస, జూన్ 21 (వార్త):** ఏపీటీయఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23న విద్యాసదస్సు, వి.వి.వరప్రసాద్ అభినందన సభ ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరిపురం, స్థానిక ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు తెలిపారు. ముఖ్య అతిధిగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయు శాసనమండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ, ప్రధాన వక్తగా ఎపిటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తితో పాటుగా ఏపీటీయఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.మదన్ మోహన్, యస్.వి.అనిల్ కుమార్, స్థానిక ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజ్. పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా శుక్రవారంమందస మండల శాఖ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీయఫ్ మందస అధ్యక్షుడు యస్. కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు వి.వి.వరప్రసాద్, యన్. కరుణాకర్, డి.వైకుంఠ రావు, కె.పాపారావు, బి.బైరాగి, డి.చంద్రశేఖర్, యన్.ఢిల్లీశ్వరరావు, కె.చిరంజీవి, బి.మురళీ మోహన్, బి.రామారావు, పి.తాతారావు, డి.మోహన రావు, సుశాంత్ కుమార్ రౌలో, యస్.నారాయణరావు, యం.చిత్రసేను, ఈశ్వరరావు, డి.వేణుగోపాల్ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎంజీఆర్‌ను కలిసిన మండల నేతలు

**మెళియాపుట్టి జూన్ 21 (వార్త):** విజయవాడలోని శాసనసభలో శాసన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావును విజయవాడలోని ఓ ప్రైవేటు హెూటల్లో మెళియాపుట్టి మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు, పాతపట్నం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంజీఆర్‌ను అభినందించిన వారిలో మండల టీడీపీ నాయకులు హనుమంతు చంద్రశేఖర్, శోభన్, తిరుపతి, విష్ణు పండా ఉన్నారు.



## ఎమ్మెల్యే కూన స్వాగతానికి ప్రజలు తరలిరండి

**ఆమదాలవలస, జూన్21 (వార్త):** ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం నియోజవర్గానికి వస్తున్న సందర్భంగా ఘన స్వాగతానికి జిల్లా ప్రజలందరూ తరలి రావాలని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు విశాఖపట్నం ఎయిర్పోర్టులో బయలుదేరి నేరుగా పైడిభీమవరం మీదుగా సింహద్వారం నుంచి భారీ ర్యాలీ ఉంటుందన్నారు. కొత్త రోడ్డు మీదగా ఆమదాలవలసలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారని అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కృష్ణాపురం దగ్గర భారీ బహిరంగ సభ ఉంటుదన్నారు. సమావేశంలో తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లీశ్వర రావు, సంపదరావు మురళిరావ్, మొదలవలస రమేష్, వండాన ఉదయ్ కుమార్, ఎండ అప్పలనాయుడు, గొండు రమణమూర్తి పాల్గొన్నారు.

## 429 రోజుకు అన్నా క్యాంటీన్



**శ్రీకాకుళం టౌన్, జూన్ 21(వార్త):** పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఖర్చుకు వెనుకాడకుండా అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్‌కు అన్నార్తులు, ఆనాధలు అభినందిస్తున్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో ప్రతిరోజూ ఉచితంగా భోజనాలను అందజేయడం అయన మానవత్వాన్ని చాటిచెప్తుందని కొనియాడుతున్నారు. శుక్రవారం నాటికీ అన్న క్యాంటీన్ 429రోజులు పూర్తి చేసుకుంది.

## చంద్రబాబుతోనే విద్యాభివృద్ధి



**బూర్జ, జూన్21(వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలో విద్యాభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జడ్డు కృష్ణ తెలియజేశారు. శుక్రవారం వావాం, లాభాం, డొంకలపర్త ప్రాధమిక పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను అందజేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, తెలుగుదేశం పార్టీ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వార్డ్ మెంబర్ బి.చిన్నంనాయుడు ఆనాటి విద్యా విధానం చదువుకునే పరిస్థితులు నేటి విద్యా విధానం సదుపాయాల కల్పన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటన్నాయుడు, శ్రీనివాసరావు, రామినాయుడు, బెనర్జీ, రాముబాల, గౌరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం



**గార, జూన్ 21 (వార్త):** కళింగపట్నం, పెద్దపల్లిపేట గ్రామంలో ఉన్న లిటిల్ స్టార్స్ స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లిటిల్ స్టార్స్ ఫౌండర్ తాళ్లూరి శివ నరసింహ ప్రసాద్, యోగా గురువులు ఆధ్వర్యంలో యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం వారిచే యోగాసనాలు వేయించారు. నాడీ వ్యవస్థలో చురుకుదనం పెంచేందుకు, హార్మోన్ల సమతుల్యతను కాపాడేందుకు నిత్యం యోగసాధన చేయాలని కొనియాడారు.

# మందులకు.. బిల్లులివ్వరు!

*** పలాసలో నిబంధనలు పాటించని మెడికల్ షాపుల నిర్వాహకులు * తనిఖీలు చేయని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు * మామూళ్ల మత్తులో అధికారులు * జిల్లా అధికారులు స్పందిస్తే నిజాలు వెలుగులోకి**

**పలాస, జూన్ 21(వార్త):** పలాస కాశీబుగ్గలోని కొన్ని మెడికల్ షాపులు నిబంధనలు పాటించడం లేదు. కొనుగోలు చేసిన మందులకు బిల్లులు ఇవ్వడం లేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిరాణా షాప్ మాదిరిగా తెల్ల కాగితం మీద ధరలు మాత్రమే రాస్తూ కొన్న మం దులు లెక్కలు కట్టి వినియోగదారుల నుంచి సొమ్ము లు వసూలు చేస్తున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ మెడికల్ షాప్ యజమానులు తమకు నచ్చిన విధంగా మందులు అమ్మకాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని మందులు షాపులు యజమానులైతే వైద్యుడు రాసిన మందులు షాపుల్లో లేకపోవడంతో అదే కంపెనీ కాకుండా అలాంటి లక్షణాలతో ఉన్న మందులే (కంటెంట్) అని చెప్పి వినియోగదారులు



నమ్మించి మందులు అమ్ము తున్నారు. ఎమ్మార్పీకి సంబంధించి 15 శాతం నుంచి 20శాతం వరకు తగ్గించి అమ్మాల్సి ఉన్నప్పటికీ కవర్ మీద ఉన్న ఎమ్మార్పీ రేటుతోనే మందులు అమ్మకాలు చేస్తున్నారు. పలాస కాశీబుగ్గలో ఉన్న మందుల షాపులన్నీ ఒక సిండికేట్ ఏర్పడ్డాయి. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు, సిబ్బందికి నెలవారీ మామూళ్లు అందుతుండడంతో మందుల షాపులను తనిఖీ చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ మెడికల్ షాప్‌ల్లో తనిఖీలు నిర్వహిస్తే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని పలాసకాశీబుగ్గ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సరుబుజ్జిలి మండల జనసేన నూతన కమిటీ

**సరుబుజ్జిలి, జూన్21(వార్త):** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తూ జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ మండలాల వారీగా కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా తులగాపు ధనుంజయరావు, సింగుపురపు ఉమామహేశ్వరరావు, సంఘం శెట్టి తేజేశ్వరరావులను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా పేడాడ రమణ, గొల్లపల్లి శ్రీధర్, మురాల మిన్నారావు, అన్నెపు మురళీకృష్ణ, బగ్గు అప్పలరాజు, సతివాడ రామకృష్ణలను నియమించారు. కార్యదర్శులుగా బొంగు అన్నం నాయుడు, మూడడ్ల సత్యనారాయణ, రొట్టె తట్టి నాయుడు, కర్రి తిరుపతిరావు, పైడి ముకుందరావు, గొరుగుబెల్లి గోవర్ధన్, వారాడ ఎర్రన్నాయుడు, కెల్ల అప్పలరాజు, సైరిగాపు విఠల్ రాజు లను నియమించారు. సంయుక్త కార్యదర్శులుగా గొర్లె భాస్కర్, గుండేల రాజకుమార్, కణవాక జగదీష్, బిర్లంగి పాపారావు ,బొంగు వెంకటేష్, అంతరగొడ్డు సందీప్, గండెం భీమారావు, గుసాయి పూర్ణచంద్రదాస్, సవర సుమన్, బొడ్డేపల్లి సంతోష్ కుమార్, గదిలి రాజు, జన దుర్గాప్రసాద్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పైడి మురళీమోహన్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి సేవలందించిన జనసైనికులను కార్యవర్గంలోకి తీసుకున్నామన్నారు. ఇక నుండి రెట్టించిన ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి అహర్నిశలూ కృషి చేస్తామన్నారు.



## సమన్వయంతో పనిచేద్దాం

**ఇచ్ఛాపురం, జూన్21(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కేశుపురం పంచాయతీ కార్యాలయంలో జరగబోయే భవిష్యత్ కార్యక్రమాలు, సమస్యలు పరిష్కరణపై ఇచ్ఛాపురం మండలం కేశుపురం సచివాలయంలో ఉమ్మడి సమావేశంలో భాగంగా పంచాయతీలో అధికారులకు నాయకులకు పరిచయ కార్యక్రమం, ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించే విధంగా కృషి చేయాలని మాజీ ఎంపీపీ దక్కాత డిల్లీ రావు కోరారు. ఈ సమావేశంలో కేశుపురం గ్రామ సచివాలయ ఉద్యోగులు అలానే గ్రామ పంచాయతీ ఉమ్మడి కూటమి నాయకులు గుజ్జు భీమరాజు, నరేంద్ర, దక్కత కామేశ్వరరావు, పురుషోత్తం, జోగరావు, తిమ్మరాజు, తిరుపతి, హరిక్రిష్ణ, వెంకటరావు, కుమార్, సంతోష్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణ, వీఆర్వో శంకర్, ఉమాపతి, మదర్బి, గోపి, శ్రీదేవి పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**హిరమండలం, జూన్ 21(వార్త):** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు అన్నారు.శుక్రవారం అంతరాజ్తీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రం ఓంశాంతి యోగా కేంద్రంలో యోగాపై అవగాహన కల్పించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యోగాసనాలు వేయటం వల్ల మనసు ప్రశాంతతో పాటు ఏకాగ్రతను పెంచుతుందన్నారు. అలాగే బిజెపి ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు బోయన ధర్మారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులతో పాటు బ్రహ్మ కుమారీలు ఉన్నారు.






## ఎల్ఐసి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**ఇచ్ఛాపురం, జూన్21 (వార్త):**స్థానిక ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మందులు, పండ్లు, హెల్త్ డ్రింక్ లు అందజేశారు. డాక్టర్ దేవేంద్ర రెడ్డి వైద్య సేవలు అందించారు.బ్రాంచ్ మేనేజర్ ఎమ్మెస్ అర్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ లు కరగనా వాసు, శివశంకర్, జెన్న, చిన్నారావు, ఢిల్లీశ్వర రావు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగన్నాధ స్వామి నేత్రోత్సవం

**హిరమండలం, జూన్ 21(వార్త):** మండల కేంద్రం హిరమండలం జగన్నాధ స్వామి ఆలయంలో జగన్నాధుడుకు నేత్రోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస పాడి, సురేష్ పాడిలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఆలయ ఈవో ప్రభాకర్ ఆదేశాల మేరకు సాయంత్రం 6 గంటలకు నేత్రోత్సవ పర్వాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జగన్నాధ రథాయాత్రకు ముందుగా నేత్రోత్సవం జరుగుతుందన్నారు. నేత్రోత్సవం మరుసటి రోజు నుంచి ప్రజలకు నవయవ్వన దర్శనం కలుగుతుందన్నారు. నేత్రోత్సవ పర్వంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## బీజేపీ బలోపేతానికి చర్యలు

**హిరమండలం, జూన్ 21(వార్త):** గ్రామాల్లో బిజేపి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిజేపి అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి సూచించినట్లు పార్టీ నియోజకవర్గ నాయకులు, పారిశ్రామిక వేత్త సిరిపురం తేజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం రాజమహేంద్రవరంలో పార్లమెంట్ సభ్యులు, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరితో పాటు పూర్వ అధ్యక్షుడు సోము వీర్రాజును కలిశారు. గ్రామాల్లో బిజేపి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ఆమె సూచించినట్లు ఆయన తెలిపారు.



### దళిత ఐపిఎస్ అధికారిపై..

# ఎందుకంత ఆక్రోశం

*** సీనియర్ ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్‌కి పోస్టింగ్ ఇవ్వకపోవడం పట్ల నిరసన * శ్రీకాకుళంలో తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ * అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన ఏఐమ్, దళిత జెఏసి నాయకులు * శాంతియుతంగా మానవహారం నిర్వహణ * నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన**

**శ్రీకాకుళం టౌన్, జూన్ 21(వార్త):** దళిత సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్‌కి పోస్టింగ్ ఇవ్వకుండా సాదారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్ల అంబేద్కర్స్ ఇండియా మిషన్‌తో పాటు దళిత సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం దళిత అధికారులను అణిచివేత చర్యలను ప్రారంభించడంపై ఆ వర్గం నిరసనలను తెలియజేస్తుంది. ఫైర్ సర్వీసెస్ డిజిగా బాధ్యతలను నిర్వహిస్తున్న సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ ను బదిలీ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా సాదారణ పరిపాలన శాఖకి రిపోర్ట్ చేయాలని ఆదేశించడం సరికాదని ఏఐమ్ నాయకులు, కార్యకర్తలతో పాటు దళిత జెఏసి నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ కి పోస్టింగ్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ అంబేద్కర్స్ ఇండియా మిషన్ (ఏఐమ్) ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏఐమ్ సైనికులు, దళిత జెఏసి నాయకులు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన ర్యాలీని చేపట్టారు. డే అండ్ నైట్ జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ నిరసన ర్యాలీని చేపట్టారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఏఐమ్,దళిత జెఏసి నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మానవ హారాన్ని నిర్వహించి శాంతియుతంగా నిరసనలు తెలిపారు. ఐ స్టాండ్ విత్ పి.వి.సునీల్ కుమార్ అంటూ వారంతా నినదించారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏఐమ్ రాష్ట్ర యువ సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను ,దళిత జెఏసి నేత కంఠ వేణులు మాట్లాడుతూ పాలకుల ఆదేశాల మేరకే అధికారులు పనిచేసే పరిస్థితులే రాష్ట్రంలో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసే అధికారులపై కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎన్ డిఏ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకి పాల్పడడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే అధికారుల సేవలను వినియోగించుకోవాలే తప్పా గత ప్రభుత్వంలో ప్రాధాన్యత కలిగిన పోస్టులలో పనిచేసారని వారికి పోస్టింగ్ లు ఇవ్వకుండా ప్రక్కన పెట్టడం అంటే కక్ష సాధింపు చర్యల క్రిందకే వస్తుందని అంతా భావిస్తున్నారన్నారు. దళితుల అభ్యున్నతి కోసం,దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు చేయడం కోసం అహర్నిశలు కృషి చేసిన పి.వి.సునీల్ కుమార్ వెంట మద్దతుగా తామంతా నిలుస్తామంటూ వారు స్పష్టం చేసారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను మానుకొని దళిత సీనియర్ ఐపిఎస్ అధికారి సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో దళిత జెఏసి నాయకులు డాక్టర్ కంఠ వేణు,గుజ్జల గురుమూర్తి, ఏఐమ్ నాయకులు పురుషోత్తం రాంబాబు, కొత్తూరు సత్యన్నారాయణ ,సింకు రమణ,అరిబారిక రాజు,నేతల అప్పారావు, మహేష్ ,త్రినాద్ ,చుక్కా రాంబాబు,పెయ్యాల చంటి, జోగిపాటి భాస్కర్ ,పంకు మురళీ,మహేష్ , బైరి కుమార్ ,అబ్బాస్ ,యారబాటి దేవ, ముచ్చ రమేష్ ,పాకివలస రామకృష్ణ,సింహాచలం , మహిళా ప్రతినిధులు శీర రాజేశ్వరి,లింగాల మల్లెమ్మ ,మీనాక్షి,నీలాపు వసుంధర తదితరులు పాల్గొన్నారు.






## విద్యాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**హిరమండలం, జూన్ 21 (వార్త):** విద్యార్థుల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలో పింద్రువాడ కాలనీ ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూపదుస్తులతో పాటు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేర్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈయనతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది కైవాడ గిరి, తదితరులు ఉన్నారు.

## నేడు రోటరీ క్లబ్‌లో సమావేశం

**ఇచ్ఛాపురం, జూన్ 21 (వార్త):** స్థానిక రోటరీ క్లబ్‌లో శనివారం మధ్యా హ్నం రెండు గంటలకు కీలక సమావేశం నిర్వహిస్తున్నట్లు రోటరీ ప్రతినిధులు తెలి పారు. శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిమిత్తం 10 లక్షల విలువ గల గ్యాస్ ఆధారిత మిషన్ అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో హిందూ సంప్ర దాయలు, ఆచారాలు, ఆగమ శాస్త్ర నింబంధనలు తదితర విషయాలను చేర్చేం దుకు సూచనలు సలహాలు అభ్యంతరాలు తెలుసుకొనేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

## డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**హిరమండలం, జూన్ 21(వార్త):** గుండెపోటుతో మరణించిన గొండు రమేష్ కుటుంబాన్ని ఆర్ధికంగా ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు లాడె సోదరులు శ్రీకృష్ణ,బలరాం కోరారు. శుక్రవారం మండలంలో హిరమండలం, చిన్నకోరాడ (మైత్రీ కాలనీ)కు చెందిన గొండు రమేష్ గుండెపోటుతో మరణించటంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ అతి చిన్నవయసులోనే గుండెపోటుతో మరణించటం బాధాకరమన్నారు. ఈయన మృతితో కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహాయం చేయాలని వారు కోరారు.ఈ మేరకు తమ వంతుగా రూ.10 వేల ఆర్ధిక సహాయాన్ని వారు అందజేసారు. ఆర్ధికంగా ఆదుకోదలచిన వారు 9440252527, 9440789024 ఫోన్‌పే చేయాలని వారు సూచించారు.

## సామాజిక తనిఖీల సభలు నిర్వహించాలి

**హిరమండలం, జూన్ 21(వార్త):** గ్రామాల్లో సామాజిక తనిఖీల సభలు సక్రమంగా నిర్వహించాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు తూలుగు తిరుపతిరావు మాస్టారు, జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబులు కోరారు. శుక్రవారం మండలంలో వెలుగు కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందాలతో సమావేశం నిర్వహించారు. మండలంలో పలు చోట్ల ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగాయంటూ పలు పిర్యాదులు వస్తున్నాయని, వాటిని గుర్తించి రాజకీయ ఒత్తిళ్లకు తలగ్గకుండా సభలు నిర్వహించాలని వారు సూచించారు. సమావేశంలో ఎంపిడీఓ డి.డి.స్వరూపారాణి ,ఏపిఓ శ్రీనివాసరావు, ఎంజిఎన్ ఆర్‌ఈజిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గొండు ప్రమాణ స్వీకారానికి టీడీపీ నేతలు

**గార, జూన్21 (వార్త):** నూతనంగా ఎన్నికైన శాసన సభ్యుడు గొండు శంకర్ ప్రమాణ స్వీకారానికి శుక్రవారం గార మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివెళ్లారు. జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పొట్నూరు కృష్ణమూర్తి, నియోజక వర్గ యువత అధ్యక్షుడు కైవాడి రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ కోరాడ వెంకటరావు, ఆశీరయ్య, పొందర సాధికార సభ్యులు ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు లోపింటి, రాధాకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు వలమా శ్రీనివాసరావు, కె.సైరిగాం రైతు సంఘం అధ్యక్షుడు గోపి, సతివాడ మాజీ సర్పంచ్ ప్రభాకర్, రెల్ల అప్పన్న, బసవ రాజేష్ దీపావళి సర్పంచ్ చల్లా శ్రీనివాస్, చల్లా రమణ పాల్గొని శంకర్‌ను అభినందించారు.



## 50ఏళ్లకే పెన్షన్ పథకం వర్తింప చేయాలి

**శ్రీకాకుళం టౌన్ జూన్ 21(వార్త):** దళిత సంఘాల జెఏసి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం దళిత ,ఆదివాసీలకు ద్రోహం వలనే దళిత ఆదివాసీలు చిత్తుగా ఓడించారని, దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా దళిత సంక్షేమం పథకాలు రద్దు చెసే సాహసం చేయలేదని ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చాలా నియంతలా వ్యవహరించి దళిత ఆదివాసీ లకు జీవనోపాధికి ఎంతో ఎన్నుదన్నుగా 27 పథకాలను రద్దు చేసారని, ఈ ఐదేళ్లు కాలంలో దళిత యువత చాలా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత ,ఆదివాసీ సంక్షేమ పథకాలు రద్దుపై ఒక్క దళిత మంత్రి, ప్రజాప్రతినిధులు నోరువిప్పలేదని వారు అన్నారు, ప్రజల ఆకాంక్షలను, ఆశలను నెరవేస్తారని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమం పథకాలు పునరుద్ధరిస్తామని నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చారని అందుకే దళిత ఆదివాసీల అఖండ విజయాన్ని ఇచ్చారని,ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ల స్మశనాలు తలపించే విధంగా ఉన్నాయని మళ్ళీ పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసీ గణేష్, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకర్, యడ్ల గోపి దళిత హక్కుల పోరాటసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ ఛైర్ సాధన సమితి కన్వీనర్ టి రమణ, నగర కార్యదర్శి కానుకూర్తి గోవింద్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాకోటి రాంబాబు, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు ధనరాజ్, పప్పల వంశీ, కె.సంతోష్, చల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

**సంతబొమ్మాళి, జూన్ 21(వార్త):** ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యవంతమైన సమాజం కేవలం యోగతోనే సాధ్యమవుతుందని నౌపడ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఫణి మాధవి అన్నారు. ఎంపీపీ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం 94 మంది విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. మండలంలో నౌపడ, దండుగోపాలపురం, గోవిందపురం ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమందించేందుకు యోగా గొప్ప మార్గమని అన్నారు. యోగా వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. విద్యార్థులతో ప్రాణామాయం, సూర్య నమస్కారములు, పద్మాసనం వేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగ ఆంగ్ల అక్షరం అకృతి లో కూర్చొని పలువురికిని ఆకట్టుకున్నారు. పలు పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడవ తరగతి విద్యార్థులకు బహుమతి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు యోగాసనాలు వేసి పలువురిని అబ్బురపరిచారు. అలాగే ఈ కార్యక్రమంలో మాధవి, యోగ టీచర్లు చంద్రశేఖర్, ఉషారాణి, కృష్ణవేణి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.




Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413